తెలుగులో మొట్టమొదటి హారర్ పత్రిక

# అమావాస్య

భయానక మాసపత్రిక



ఇకపై తెలుగు
పాఠకులకు ప్రతినెలా
2 అమావాస్యలు!

చిరునామా : 6-8-36, రాజుకాలనీ, బాలానగర్, హైదరాబాద్ - 500042. ఫో. 040 - 3068 7015, 97050 99524. e mail:amavasya666@gmail.com

తెలుగులో తొలి హారర్ పత్రిక ప్రారంభ సందర్భంగా రూ. 4 లక్షల బహుమతులతో

## హారర్ నవలలు, కథల పోటీ!

<u>వివరాలు</u>

పేజీ తిప్పే సాహసం చేయనివ్వని మొదటి నవలకు **లక్ష రూ.లు**

చదవాలంటే భయం కలిగించే మొదటి కథకు **రూ. 25 వేలు**

తదుపరి 10 నవలలకు ఒక్కొక్క దానికి 25 వేల రూ.లు / 10 కథలకు ఒక్కొక్క దానికి రూ. 2,500

## నిబంధనలు !

ఇతివృత్తాలు హారర్ సబ్జెక్ట్‌కు మాత్రమే చెంది ఉండాలి.

సస్పెన్స్, థ్రిల్లింగ్, టెన్షన్, టెర్రర్, క్రైమ్, ఇన్వెస్టిగేషన్ వంటివి అంతర్లీనంగా ఉన్నా, నవలలు, కథలు అమావాస్య హారర్ పత్రికను దృష్టిలో ఉంచుకుని రాయాలి. సీరియల్స్ ప్రింటింగ్‌లో ప్రతినెల 6 పేజీలు ఉంటాయి. కథల విషయంలో పేజీల నిబంధన లేదు. పంపబడే రచనలు గతంలో ఎక్కడా ప్రచురితం అవనివి, స్వంతం అని హామీ పత్రంతో పాటు, చేతిరాత తోటీ, డిటిపి చేయించి, సాఫ్ట్ కాపీ మెయిల్ ద్వారా, ఒకరు ఎన్ని రచనలైనా పంపచ్చు, వాటిని తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ పోటీపై ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావులేదు. బహుమతి పొందని అర్హతగల రచనలు సాధారణ ప్రచురణకు స్వీకరిస్తాం. విజేతల పేర్లు అమావాస్య పత్రికలో ప్రచురిస్తూ, మీడియాకు వెల్లడిస్తాం.

విజేతల ఎంపికలో పత్రిక ఎడిటర్‌దే తుది నిర్ణయం. రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 31.05.2011.

పూర్తి వివరాలు అమావాస్య మాస పత్రికలో చూడండి.

## ఉగాది ప్రారంభ సంచిక మార్కెట్లో ఉంది!

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 14. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 16. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 18. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 19. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 20. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 24. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 25. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 26. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 27. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 28. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 30. | **ఘోష** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 31. | **తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **బై...బై... పోలోనియా!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 33. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 34. | **సైన్సు నడిచిన బాట** *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 35. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 36. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **శ్రీసుభా కథలు** | శ్రీసుభా | ... | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 41. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 42. | **దాసరి సుబ్రహ్మణ్యం రచనల సెట్ :** | | | | |
| | **- దాసరి సుబ్రహ్మణ్యం కథలు** | 39 కథలు | | రు. 390-00 | రు. 360-00 |
| | **- అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | | |
| | **- మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | | |
| 43. | **మనిషి మరక** | అక్కినపల్లి సుబ్బారావు కథలు | ... | రు. 80-00 | రు. 60-00 |
| 44. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 120-00 | రు. 100-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి : 11
సంచిక : 1
ఏప్రిల్ : 2011

# రచన ఇంటింటిపత్రిక

221

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : ఈనాటి కథ :: ముఖచిత్రం : చంద్ర

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన :
ముళ్లపూడి వెంకటరమణ 6

## కథలు

కథాపీఠం కథ :: అద్దె ఇల్లు
- ఎన్.ఎమ్. రాజేశ్వరి 21
జ్ఞాపకానికీ ప్రస్తుతానికీ మధ్య
- సౌమ్య బాలకృష్ణ 39
లబ్ధిదార్లే
- జక్కాన సింహాద్రి నాయుడు 43
రవిచంద్రిక
- మల్లాది రామకృష్ణశాస్త్రి 55
పెద్దకథ :: సుపారి
- ఎలక్ట్రాన్ 84
కథాగతం :: నౌకరి
- బేనజీర్ 79

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 221
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం - వసుంధర 30

## సీరియల్ రచనలు

కుజుడి కోసం
- డాక్టర్ చిత్తర్వు మధు 12
పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 47
అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ.......
- వాసిరెడ్డి నారాయణరావు 82
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 91
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 94

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో .....

పెద్దకథ :: పెరుగు : 'కేసరి'

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & సాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


*The Only Magazine Administered by Writers*




ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!




స్థలం : టెక్సాస్

తేది : అక్టోబర్ 14, 2006

సందర్భం : బాపుగారికి లైఫ్‌టైమ్ ఎఛీవ్‌మెంట్ అవార్డు ప్రదానోత్సవం.

నేపథ్యం : బాపుగారి తరఫున ముళ్ళపూడి వారు వ్రాసిచ్చిన ప్రసంగం.

జరిగింది : బాపుగారు ఎలానూ వేదిక మీద మాట్లాడరు. కాబట్టి పప్పు వేణుగోపాలరావుగారు దీన్ని ప్రేక్షకులకి చదివి వినిపించారు.

❖ ❖ ❖

సభకు నమస్కారం!

శ్రీ వంగూరి చిట్టెన్ రాజుగారు మా దేశం వచ్చి నన్నూ ముళ్ళపూడి వెంకటరమణగారినీ ఎంతో ప్రేమాభిమానాలతో ఈ సభకి ఆహ్వానించారు. రమణగారు రాలేనన్నారు. మౌనంగా ఉన్న నన్ను చూసి – నాకు సభాకంపం జనగండం ఉందని తెలిసీ, తమ సహజ హాస్యధోరణిలో, "మీరన్నా వచ్చి నాలుగు ముక్కలు మాట్లాడండి" అన్నారు రాజుగారు. అంశం 'సాహిత్య ములో హాస్యం".

నిఘంటువు చూశాను. సాహిత్య అనగా సాహచర్యము, మైత్రి, సంఘము, సంఘటన, కావ్య వాఙ్మయము, కవిత్వము, కావ్యశాస్త్రము, సామగ్రి సంకలనము, భోజనావసర వస్తువుల మొత్తము – అనిన్నీ, హాస్యము అనగా నవ్వతగినది, నవరస ములలో నొకటి, నవ్వు, సంతోషము వేళాకోళము, ఆక్షేపము అని ఉంది.

"అందాల రాముడు రాజబాబు అన్నట్లు నాకు తెలుగే సరిగ్గా రాదు. సంస్కృతం నిల్లు. అందుచేత నాకేం తోచక ఇద్దరి తరఫునా – సాహిత్యం అంటే మైత్రి అని వుంది కదా ఏదేనా చెబితే రాసుకుని చదువుతాను" అని రమణగారిని అడిగాను.

ఇలా చెప్పారు :

శ్రీ చిట్టెన్ రాజుగారి మధుర వాక్యంతో మొదలెడదాం.




"అయ్యా నమస్కారం"

"స్కారం"

"రేపాదివారం తమరికి సన్మానం"

"ఎందుకూ?"

"తమరు గొప్పవారు కనక"

"అలాగా! అలాక్కానీండి. చేసుకోండి"

"థిక్ నువ్వేం పెద్దమనిషివయ్యా – మర్యాదకి – మాటవరసకి నువ్వోహ గొప్పవాడివీ అంటే – అవును మరేస్మీ అని ఠంగున ఒప్పేసుకుంటావా! సన్మానం చెయ్యమంటావా!!"

"అదీ రైటే – అయితే నేను మీరన్నట్టు ఒహ గొప్పవాణ్ణి కాను. సన్మానాలకి తగను"

"థిక్ – ఎడ్డెమంటే తెడ్డెమంటావ్. సన్మానం చేస్తామయ్యా మగడా అని దేవులాడితే నేను తగనూ, సన్నాసినీ అని పొమ్మం టావా – మాకు బుర్ర లేదా? టేస్టులేని ఏబ్రాసులమా? నువ్వు గొప్పవాడివయ్యా అని మేమంటే – కాదు నేనుత్తి సన్నాసినండీ

(మిగతా భాగం పత్రికలో చదవండి)




# అద్దె ఇల్లు

*కలిసి బ్రతకడానికి కలిసిరాని నియమాలు – పాటించకపోతే కాదు – పాటిస్తేనే కళంకం!*

*– వసుంధర*

**'టులెట్'** బోర్డు చూడగానే పరమేశానికి ప్రాణం లేచివచ్చినట్లయింది. 'హమ్మయ్య!' అనుకొని గేటు తీసుకొని లోపలికి వెళ్లి కాలింగ్ బెల్ నొక్కాడు. 'వస్తున్నా' అన్న స్వరం, ఆ వెనుకనే తలుపు తీసిన శబ్దం వినిపించి, పరిసరాలు పరిశీలిస్తున్న పరమేశం గుమ్మం వైపుకు తిరిగాడు.

సుమారు 50 సంవత్సరాలు పైబడిన స్త్రీ తలుపు తీసి ప్రశ్నార్ధకంగా చూసింది.

'టులెట్ బోర్డు చూసి' అంటూ అర్థోక్తిలో ఆగిపోయాడు పరమేశం.

'ఒక్క నిముషం' అంటూ లోపలికి వెళ్ళి తాళం చెవులు తీసుకువచ్చి పక్క వాటా తలుపు తీసింది.

విశాలమైన గది, వసారా పక్కన చిన్న వంటిల్లు. వెనుక వైపు పెరట్లో బావి, మందార, నందివర్ధనం, కొబ్బరి, అరటి చెట్లు వున్నాయి. 'ఈ మహా బస్తీలో ఆపాటి ఖాళీస్థలం వున్న ఇల్లు దొరకడం కష్టమే' అనుకున్నాడు పరమేశం తనలో.

'ఆడవాళ్లు రాలేదా? అని అడుగుదామనుకొని ఈయనకు నచ్చితే తర్వాత ఆవిడ, పిల్లలు వస్తారేమో అనుకుంది. 'ఆయన ఇంచుమించు 60 ఏళ్ళ వృద్ధుడిలాగ వున్నాడు కాబట్టి ఆవిడ తన ఈడుదే అయివుంటుంది. తనకు కాలక్షేపం బాగానే వుంటుంది' అనుకొంది సుమిత్ర.

'అద్దె వివరాలు' అన్నాడు పరమేశం, సాయంత్రం మగవాళ్లుండగా మళ్లీ రమ్మంటుందేమో అనుకుంటూ, కాని, ఆవిడే అద్దె వివరాలు చెప్పడంతో, తనకు కూడా ఇల్లు నచ్చడంతో వెంటనే అడ్వాన్సు ఇచ్చేశాడు పరమేశం – మంచిరోజు చూసి ఇంట్లో ప్రవేశిస్తామంటూ.

అనుకున్న మంచిరోజు రానే వచ్చింది. తనకున్న కొద్దిపాటి సామాను టెంపోలో వేసుకొని గృహప్రవేశం చేశాడు పరమేశం.

ఒంటరిగా సామానుతో వచ్చిన పరమేశాన్ని చూసి ఆశ్చర్యపోయింది సుమిత్ర. ఆవిడ రాలేదేమని అడుగుదామని నోటి దాకా వచ్చింది కాని, బాగుండదేమోనని కొంత సంశయించింది. ఒకవేళ ఆవిడ ఏ పిల్లల దగ్గరకైనా వెళ్ళిందేమో, త్వరలో వస్తుందేమోలే అని సరిపెట్టుకుంది. 15 రోజులు గడిచాయి. పక్కింటి పరమేశం భార్య కూడా కాన రాలేదు.

అక్కడ పరమేశం పరిస్థితి కూడా అలానే వుంది. ఇల్లుగలావిడ తప్ప ఆ ఇంట్లో ఎవరూ కనబడట్లేదు. పిల్లలు పెద్దవాళ్లయి వెళ్ళిపోయినా భర్త వుండాలి కదా! మొహాన బొట్టు కనబడుతోంది. ఏదైనా ఊరు వెళ్ళాడేమో అనుకుంటే 15 రోజులైనా ఇంటాయన జాడలేదు. ఆ మహానుభావుడి దర్శనభాగ్యం ఎప్పుడు కలుగుతుందో? ఇలా ఇల్లుగలాయన గురించి పరమేశం; పక్కింటావిడ గురించి సుమిత్ర ఎదురు చూస్తుండగా మరొక 15 రోజులు గడిచిపోయాయి.

1వ తారీఖున అద్దె తీసుకొని వచ్చిన పరమేశం దగ్గర అద్దె తీసుకుంటూ ప్రశ్నించింది సుమిత్ర – "మీ శ్రీమతిగారు ఎప్పుడొస్తారు?" అంటూ.

సడెన్‌గా వచ్చిన ప్రశ్నకి తెల్లబోయిన పరమేశం తేరుకుని తల అడ్డంగా తిప్పాడు 'రారు' అన్నట్టు.

ప్రశ్నార్థకంగా చూసినా సుమిత్రను చూసి 'ఆవిడ లేరు' అన్నాడు పైకి చూపిస్తూ. ఆపైన అక్కడే నిలబడితే ఇంకా ఏం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఎస్.ఎం.రాజేశ్వరి

# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

**'జ్యోతి'** ఉగాది సంచిక అని అన్నారేగానీ ప్రత్యేక సంచికలా తయారించేరు. ఈ సంచికలో ప్రతి రచనా ప్రత్యేక రచన లాగే భాసించింది. మల్లాదివారు చల్లని చంద్రకాంతులను వెదజల్లేరు. కల్యాణ సుందరీ జగన్నాథ్‌గారి కథ మరీ అపురూపం! పేరు లేకుండా ముళ్లపూడివారు 'మెంటాలటీ'ల గురించి విశదపరిచేరు. కొకుగారి 'అమోఘవాక్కు' నిజంగా అమోఘవాక్కే! 'నువ్వు నా కొడుకువీ కాదు - నేను నీ తండ్రినీ కానూ...' - ఈ డైలాగు గత కొన్ని దశాబ్దాలుగా మన నోళ్లలో నానుతోంది గదా! ఇది ఈ సంచికలోని 'ఒక చిన్న ప్రేమ కథ' లోనిది. ఈ ఫొటో ఫీచర్‌కి ఏన్టీఆర్ స్టిల్స్ తీసిన భూషణ్‌గారి కెమేరా పనితనం గురించి చెప్పడం అనవసరం! - చూచి మైమరచిపోవాల్సిందే!

దాశరథి రాసిన 'మధుమంజరి' గీతాలు మత్తెక్కించేవి. మరో పక్క అజంతా, తిలక్ కవితాధారలు. 'అకవితా వస్తువు?' అంటూ 'మేరిలిన్ మన్రో' మీద వరవరరావు రాసిన కవిత ఇప్పటికీ కళ్ళ ముందు కదులాడుతూ ఉంటుంది. అందం మాటల్లో కూడా ఇంత మెరమెట్లాడుతూ మెరిసిపోతుందా?

ఇక 'కూనలమ్మ పదాలు' విన్పించిన ఆరుద్ర ముద్ర ఆ తర్వాత ఎందరికో అనుసరణీయమైంది. పాఠకులను ఓ ఊపు ఊపిన ఈ శీర్షిక గురించి చెప్పడానికేం ఉండదు. పదాలు - బొమ్మలు లేదా బొమ్మలు - పదాలు చదువుతూ చూస్తూ, చూస్తూ చదువుతూ ఎవరికి వారు ఆనందడోలికల్లో తేలిపోవాల్సిందే!

వీటికితోడు ఉగాది సంచికతోపాటు బోనస్ బుక్కుగా అందించిన 'పంచాంగం' చూసి ఈ పత్రికల వాళ్ల కిది మామూలే గదా అనుకోవడం జరిగింది. తీరిగ్గా చూస్తే అది 'పన్చాంగమ్'ట! దాన్లోని చీమాక్షరాల్ని చదివిన మీదట వీళ్లు మిగతా పత్రికల వాళ్లు కాదురా బాబూ అనిపించింది. అందులో సాహిత్యం, రచయితలు, రాజకీయాలు, బల్లిపాటు ఫలితాలు.... ఒకటే మిటి... ఎన్నో ఎన్నెన్నో గిమిక్కు లున్నాయి. చివరాఖరికి పంచాగాల్లో మామూలుగా వుండే 'పూవు మీ అదృష్టం చెప్పును' లాంటి ప్రకటనలలోనూ తమదైన ముద్ర వేసేరు. అవధరించండి!

కిస్‌మిస్‌లాంటి కవితలు, జీడిపప్పుల్లాంటి కథలూ, కారబ్బూందిలాంటి గిమ్మిక్కుల ఫీచర్సూ కలబోసిన మసాలా మిక్చర్ లోకి కరివేపాకు లేకపోతే ఎలా?

*(ఆ కథా-కమామీషూ ఏమిటో వచ్చే సంచికలో....)*

వినోదమస్తు! వినోదమస్తు!! వినోదంమస్తు!!!

## శ్రీ సంక్షోభకృన్నామసంవత్సర సగంపూర్ణశాస్త్రీయ జ్యోతీ పన్చాంగమ్.

యంబ్రహ్మశ్రీ శ్రీమజ్జోకుల వినోదార్య సిద్ధాన్తిః అద్వితీయ పుత్రేణ వికటానందశాస్త్రిణా ప్రణీతమ్

**SUPPLEMENT TO JYOTHI APRIL '63**

### గమనిక!

ఈ సంవత్సరమునకు రాజు కుజుడు (ఈయన కూడా దేశ రక్షణ నిధికి కొందరు మాజీ రాజప్రముఖుల్లాగ నయా పైసా కూడా ఇవ్వలేని బీదవాడినని కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాశాడు) మంత్రి సూర్యుడు. (ఇతని టి. ఏ బిల్లులవల్ల డి. యే. బిల్లులవల్లా ఆంధ్ర ప్రదేశ ఖర్చులు రెండింతలు పెరుగుతాయి) కుముడు పశుపాలకుడగుటవల్ల పాలు తక్కువ; తస్మాత్ నీళ్ళు ఎక్కువ. (వరా: సర్కారు పాల ఖర్ఖానాలూ డిటో) రెండు కుంచముల వర్షము. కరువులో అధికమాసము వచ్చును.




వెల: ఒక జ్యోతి కాపీ.

### మౌఢ్యములు

సంవత్సరాదిలగాయితు మీకు సంవత్సరాంతం వరకు గురు మౌఢ్యము (అనగా పంచాయతీబోర్డుల స్కూలు టీచర్లకు సకాలంలో జీతాలు అందక పాఠాలు సరిగ్గా చెప్పరు) ప్రతి సోమవారము నుండి శనివారము వరకు బుధ మౌఢ్యము (ఫలితం: ఆఫీసు రోజుల్లో బుద్ధి పనిచేయదు) ఈ సంవత్సరం శని మౌఢ్యము లేదు. అనగా కొందరి అదృష్టం కూడా వుండదు.

| | |
|---|---|
| శాలివాహన శకః | 1885 |
| క్రీస్తుశకః | 1963-64 |
| మహామశక శకః | లెక్క తేలదు |
| జ్యోతిపత్రికా శకః | మూడో నెల |

# నౌకరి

## బేనజీర్

'నీవిచ్చిన దరఖాస్తు యేమయిందిరా?'

'బుట్టదాఖల్'

'పెట్టు మరో దరఖాస్తు... చేతిలో లేదొక చిల్లి దమ్మిడీ. గుజరాన్ జరిగే జరియా నువ్వు నౌకరీ సంపాయిస్తేనే కాని కాదు కొండ కెదిరి చూస్తున్నట్లు చూస్తున్నా...'

మా నాయన మాటలు వినేసరికి చురచురా మంటలెత్తినయి. అయితే మళ్ళీ నెమరుకు వచ్చింది. మొదట్నించి ఆయన సంపాయించుకున్న మంచిపేరు ఇమానంతోనే. ఆయన యిప్పుడూ, పని చేతకాకున్నా, ధర్మాత్ముడైన ఆ దొరగారి దగ్గర మునుపటి తరహానే ఏదో నాల్గు పైసలు సంపాయించి మమ్మల్నందర్నీ కూచోపెట్టి తినిపిస్తున్నాడు. అతికష్టంతో నన్ను చదివించాడు, ఆయనే ఉప్పిడి ఉపవాసాలు చేస్తూ ఎట్లానో. బస్తీలో మజాగా సినిమాలూ చూసుకుంటూ, హోటళ్ళలో తింటూ, పాన్ బీడా సిగిరేటు ఉడాయిస్తూ ఉండడం కాకుండా మధ్యమధ్య లేచే పిల్ల తహరీకుల సందట్లో, ప్రతి ఆయిందానికీ కానిదానికీ చేసే హర్‌తాల్(Strikes)తో చదువంతా నాశనమై రెండేండ్లు యింతేహాన్ (పరీక్ష)లో తప్పి, ముప్పుతిప్పల మీద ఈ మార్చి నెల యింతేహాన్ (పరీక్ష)లో దర్జె సువ్వం(3rdClass)లో కామ్యాబ్ (Pass) అనిపించుకున్నా. నా కామ్యాబ్ అనే మాట వినాలనీ, ఆ తరవాత ఏదైనా నౌకరీ చేస్తుంటే చూడాలనీ మా నాయన తడపాయిస్తూ (అల్లల్లాడుతూ) ఉండేవాడు. ఏ రకంగానో ఓరకంగా మెట్రిక్ కామ్యాబ్ పని ముగిసింది. అబ్ రహా–నౌకరీ మిలిగింది. మాటల రవానగీలో నౌకరీ అనేశా – దీన్నే తెలంగీలో ఉద్యోగం అంటారు గదూ! మాటలో ఫరఖ్ యెంత ఉన్నా కావలసింది నతేజా, అసలు రోజు రోజుకు బఢా ఛఢాయించి పోతున్న కరువు. దాంట్లో బేరోజ్‌గారీ – (Employment) – చాలా కష్టతరమైపోతున్న బేరోజ్‌గారీని చూచి బేజార్ అయ్యి ఆఖరుకు మాలో పెద్దలు కొందరు సర్కార్ ములాజిమత్ (Government Service)లో నాన్‌ముల్కీలు ఉండటం వల్ల అని, కోలంబస్ అమెరీకాను కనిపెట్టినట్లు కనిపెట్టారు. నేను హష్టుం (VIII Class) చదివే రోజుల్లో ఒక తహరీక్... దీన్ని తెలంగీలో యేమంటారోకాని తెలిసినవాళ్లు మత్లబ్ మీద దయచేసి తెలుసుకోవాలి. ఏదైతేనేం, ముల్కీల గురించి తీశాం. అంతా మేమే. ఎవరు గైర్ ముల్కీలు? అంటే అక్కడక్కడ కనపడే స్నేహితులు చాలామంది నాన్‌ముల్కీలు – బి.యేలు, గియ్యేలు చదివి, భామభామాకు వచ్చే ములాజిమత్‌లు (Employments) అన్నీ గ్రద్దలు కోడి పిల్లలను తన్నుకపోయినట్లు యెత్తుక పోతున్నారు. బిల్ ఫయిల్ (at present) వాళ్లను నిజంగా వెళ్ళగొడితే మా యస్టేట్‌లో కనబడే బేరోజ్‌గారీ అంతా పోతుంది. హల్‌చల్ (గడబిడ) చేసినాం.

హత్తాకే (తుదకు) జబర్‌దస్తీనా కొట్టి వెళ్లగొట్టాలనీ యిండ్ల మీద పడ్డాం – 'బోరియా బిస్తర్ చంకబెట్టుకొని చలో మహారాజ్ రాజ మంత్రీకి' – గో బ్యాక్.... గోబ్యాక్.... అని గల్లంతు లేపాం. నా చేతులతోనే, పాపం ఆయన పేరేమో గుర్తులేదు... చాలా రోజులు గుజరాయించటంవల్ల యాది లేదు, పోనీలేండి, నెత్తిమీద కొట్టబోతే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

24-12-1952 *'ఆంధ్రపత్రిక–సచిత్ర వార పత్రిక'*లో ప్రచురితమైన 'నౌకరీ' కథ రచయిత 'బేనజీర్'.

ఇందులో ఆలోచనీయ విషయాలు –

(అ) దక్కనీ పదాల వాడుక.

(ఆ) ఆకలి ఉన్నంతకాలమూ, అది తీర్చుకునీ అవకాశాలు అరకొరగా ఉన్నంతకాలమూ..... మనిషి మనుగడ కోసం సంఘర్షణలో... తనను తాను ఏదో ఒక *'గుంపు నామం'* కి బంధించుకుని తన అవకాశాలను కాస్తంత మెరుగు పరుచుకునీ క్రమం వైపు నడుస్తాడన్న ఎరుకని వ్యక్తం చేసిన తీరు.

(ఇ) ఈ క్రమం మానవుడు సాంఘిక వ్యవస్థలు ఏర్పరచుకున్నప్పటి నుంచీ ఉన్నదేనని గుర్తించటానికి ఈ కథ వెలువడి దాదాపు 60 ఏళ్లు కావటం.

(ఈ) రాజకీయ స్వాతంత్ర్యం తెచ్చుకున్న మన దేశం వ్యక్తులకి ఆ స్వాతంత్ర్యం అందించటంలో అరవై ఏళ్ల ప్రయత్నం తర్వాత కూడా పొందిన వైఫల్యం.

– వివిన మూర్తి

**సంక్రాంతి పెద్ద కథల పోటీలో రు.2500/- బహుమతి పొందిన కథ!**

# సుపారి

**కొం**త సమయం క్రితమే అడుగుపెట్టిన రాత్రి యింకా చిక్కబడలెదు. ఎనిమిది గంటల ప్రాంతం. 'సితార' హెటలది. చుట్టూతా అందంగా తీర్చిదిద్దిన ఉద్యానవనం, చెట్లచాటున అమర్చిన రంగుల విద్యుద్దీపాలతో మరిన్ని సొగసుల్నిసంత రించుకొంటోంది. హెటల్ లాబీకి ఎడమపక్కన బార్. ఆ బార్ పేరు మధుశాల. మధుశాలలోని విద్యుద్దీపాల హీన కాంతులూ, వాతానుకూల వాతావరణమూ నరాల్లో చలిని పుట్టిస్తున్నాయి. తేనెరంగు గాజుగోడల బయట, దేదీప్య మానంగా వెలిగిపోతున్న దీపకాంతుల్లో, ఈతకొలనులో జలకాలాడుతూ వంపుసొంపుల్ని చూపిస్తున్న వనితల్ని పరదాల మాటునుంచి చూ స్తూ, తమ నరాల్లోని చలిని దూరంచేసుకొనే ప్రయత్నంగా, అతినెమ్మదిగా చాలామంది భారతతయారీ విదేశీ మద్యాన్ని సేవిస్తున్నారు. మంద్రస్థాయిలో వినవస్తున్న శాస్త్రీయ సంగీతాన్ని విని ఎంతమంది ఆనందిస్తున్నారో తెలియదుగాని, ఆ మధుశాలలో ఓ కృత్రిమవాతావరణం నెలకొని ఉంది.

బార్ టేబుల్ వెనుక నిల్చుని, బార్ సూపర్వైజరూ, వెయి టర్లూ తీసుకువస్తున్న ఆర్డర్ల ప్రకారం మద్యమిశ్రమాల్ని కలిపి యిస్తున్నాడు రవి. బార్ముందు ఎత్తైన స్టూల్స్ మీద కుర్చుని కొంతమంది బీరు సేవనం కావిస్తున్నారు. బార్లో ఓ మూలగా పన్నెండో నెంబరు బల్లవద్ద కూరున్న రాజారావు లేచి వెళ్లి, బార్ టేబుల్ చివరగా ఓ స్టూల్ మీద కూర్చున్నాడు. అందరికీ దూరంగా కూర్చున్న అతన్ని గమనించి దగ్గరగా వెళ్లాడు రవి.

"మీరా,రాజాసాబ్!? ఈ గుడ్డిదీపాల వెల్తుర్లో మిమ్మల్ని వెంటనే ఆనవాలు కట్టలెకపోయాను. మిమ్మల్నిచూసి రెండు నెల్లకి పైగా అయింది. ఊర్లోకాని లేరా?" - వినయంగా ప్రశ్నించాడు.

"ఢిల్లీ పనిమీదవెళ్ళి చాలాకాలమే ఉండిపోవాల్సివచ్చింది. అక్కడ మా కంపెనీ భాగస్వాములు వ్యవహారాల్లో లుకలుకలు చేసి, నష్టాలు చూపించి మోసాలు తలపెట్టారు. ఆ వ్యవహారా లన్నీ చక్కబెట్టుకొని వచ్చేసరికి తల బొప్పి కట్టింది," అన్నాడు రాజాసాబ్ అని పిలవబడే గోదావరి యిండస్ట్రీస్ అధినేత రాజారావు.

"కాలంమారిపోయింది సార్! నమ్మకద్రోహమనేది రాజకీయాలలో, వ్యాపారాలలో - అసలు నిత్యజీవితంలోని ప్రతి అంశంలో అడుగు పెట్టేస్తోంది సార్! అయినా ఎదుటి వారిని నిలువునా కడిగిపారవేసే సామర్థ్యమున్నవారు, మీకెం దుకు బెంగ సార్?! ఏం కలవమన్నారు?" అన్నాడు రవి స్తుతిపూర్వకంగా.

"చూడు, ఆమూల బల్లదగ్గర కూర్చున్న వ్యక్తి కనిపిస్తున్నాడా?" అని ప్రశ్నించాడు రాజారావు, రవి అడిగిన ప్రశ్నకి సమాధానమివ్వకుండా.

"ఎప్పుడూ మీరు కూర్చునే పన్నెండో నెంబరు బల్ల దగ్గర కూర్చున్న ఆ గెడ్డం మనిషేనా?" - రవి ప్రశ్నించాడు.

"అవును, కళ్లజోడు కూడా పెట్టుకొన్న ఆ గెడ్డం మనిషి! ఒక్క సిప్ తీసుకొంటేచాలు,పెదవుల దగ్గర్నుంచి కడుపు దాకా భగ్గుమని మండి, ఆ కిక్తో కళ్లజోడు కూడా కిందపడేలాంటి ఓ మద్యమిశ్రమం అతగాడికీ, అతిచల్లటి జర్మన్ బీరు నాకూ వెయిటర్తో పంపు!" అన్నాడు రాజారావు స్టూల్ మీద నుంచి దిగుతూ.

"సర్! మీరు చెప్పిన విధంగా చేదువిషం లాంటి ఘాటైన కాక్టెయిల్ కలిపియిస్తే మీ సరదా తీరుతుందేమోకాని, బార్టెండర్గా నా పరువు పోతుంది! నా ఉద్యోగానిక్కూడా కాళ్లొచ్చేస్తాయి! అడుగుతున్నానని ఏమీ అనుకోవద్దు, ఆయన మీద మీకు చాలా కోపంగా ఉన్నట్టుందే?!" అన్నాడు రవి.

"ఓ కంపెనీలో అతను నాకు పార్టనర్. పేరు నందన్ మిశ్రా. నా జీవితంలో క్యాన్సర్లా ప్రవేశించి, రాచపుండులా సలిపేస్తున్నాడు. అతగాణ్ణి కాక్టెయిల్తో కాదు, ఎకె47 రైఫిల్తో లేపెయ్యాలి! నీకు తెలుసున్నవాళ్లెవరైనా ఉంటే చెప్పు, కావ ల్సినంత డబ్బిస్తాను," అన్నాడు రాజారావు నవ్వుతూ.

"విస్కీ వోడ్కా జిన్, అంటే, మా పరిభాషలో వివోజి కాక్టెయిల్తో మీ పార్టనర్కి ఎక్కిళ్లు తెప్పించడంవరకూ

సరేకాని, ఏకంగా లేవదీసేసే ఆలోచనలేమిటి సార్? మీరు హాస్యమాడుతున్నారుకాని, అటువంటివాళ్లు నాకెలా తెలుస్తారు సార్?" అన్నాడు రవి కూడా చిన్నగా నవ్వుతూ.

"సరేలే! నీ పరువుపోని విధంగానే తయారుచెయ్యి కాని, కాస్త ఘాటుగా మట్టుకు ఉండాలి," అంటూ రాజారావు తన బల్ల దగ్గరకు వెళ్ళి, మిశ్రాకి ఎదురుగా అవతలివైపు కుర్చీలో కూర్చున్నాడు.

"నువ్వడిగినట్టుగానే స్ట్రాంగ్ కాక్టెయిల్ పంపించ మన్నాను. కాని అతను తన పరువు పోతుందని ఒప్పుకోలేదు. అయినా నీ కోసం ఆతనో అద్భుతమైన మద్యమిశ్రమాన్ని చేసి పంపుతానన్నాడు. కంగారు గొద్దులాకాక నెమ్మదిగా సేవించు, మజావస్తుంది!" అన్నాడు రాజారావు.

❖ ❖ ❖

అదేరోజు రాత్రి పదింటికి, అదే హొటల్లోని ఆహార్ రెస్టారెంట్‌లో రాజారావు, నందన్ మిశ్రాలు డిన్నర్ ముగించారు. రెస్టారెంట్ మేనేజర్ బాలు, వాళ్ల టేబుల్ దగ్గరకు వచ్చి, "వంటకాలెలా ఉన్నాయి సార్?" అని అడిగాడు.

"అన్నీ బావున్నాయికానీ, ఈ మీ హొటళ్లలో దీపాల్ని యింత డిమ్‌గా ఎందుకుంచుతారు?" – రాజారావు నవ్వుతూ అన్నాడు.

"వెల్తురెక్కువగాఉంటే ఆహ్లాదకరంగాఉండదు, చిన్నపాటి నీలికాంతులు మనోరంజకంగా ఉంటాయి," అన్నాడు బాలు వినయంగా.

"ఆహారంలో పురుగులూ అవీ ఉన్నా కనబడవు!" అన్నాడు రాజారావు నవ్వుతూ.

"అదేమిటిసార్, అలాగంటారు? మేం ఎన్నో జాగ్రత్తలు తీసుకొని, దినుసులనన్నిటినీ ఒకటికి రెండుసార్లు బాగుచే యించి పురుగుల్నీ, రాళ్లనీ ఏరించేస్తాం," – బాలు నొచ్చు కొంటూ అన్నాడు.

"సరదాకన్నాను, సీరియస్‌గా తీసుకోకు. నీకు కాస్త తీరుబడిగా ఉంటె మా బంధువులింట్లో జరిగే శుభకార్యానికి కేటరింగ్ ఏర్పాట్లని గురించి మాట్లాడాలి," అన్నాడు రాజారావు.

"ఈ రాత్రి అంతా సజావుగానే జరిగిపోతోంది. పదండి, పోయి నా బల్ల దగ్గర కూర్చుని మాట్లాడుకొందాం," అన్నాడు బాలు.

"ఒరేయ్, నువ్వు కుదుర్చుకొన్న సిటీకేబ్‌లో మీ హోటల్‌కి వెళ్ళిపో. నేనితనితో మాట్లాడి యింటికి పోతాను,"అన్నాడు రాజారావు.

నందన్ మిశ్రా అలాగేనన్నట్టుగా తలూపి, లేచి వెళ్ళిపోయాడు.

"నీ బల్ల దగ్గర కాదు, బయటకిపోయి మాట్లాడుకొందాం" అన్నాడు రాజారావు, మిశ్రా వెళ్లిపోగానే. యిద్దరూ బయటకు వెళ్లి, లాబీలోంచి నడుచుకొంటూపోయి గార్డెన్‌లో ప్రవేశించారు.

"నేను మాట్లాడబోయేది శ్రద్ధగా విను. యిందాకా నాతో కలిసి డిన్నర్ తీసుకొన్నతను నా వ్యాపారంలో భాగస్వామిగా చేరి పురుగులా దొలిచేస్తున్నాడు. అతన్ని ఏరివేసే ఏర్పాట్లు చెయ్యాలి! ఏమంటావు?" – రాజారావు నెమ్మదిగా అన్నాడు.

"మీరిలా అడుగుతోంటే నమ్మలేకపోతున్నాను. అయినా మీలాంటివారిని బాధపెట్టేవారిని వ్యాపారంలోంచి తొలగించ డంలో తప్పేమీలేదు కాని, ఏకంగా ఏరిపారేయడమంటే తగని విషయం సార్!"

"ప్రయోజనంలేదు. యిప్పటికే వ్యాపారంలో చాలా వ్రేళ్ళు పెట్టేశాడు. లేపేస్తేకాని కుదరదు. మన చేతికి బురద అంట కుండా నాలుగైదు తెరల వెనుక నుంచి వ్యవహారం జరిపిం చాలి. ఆలోచించుకో. నీ కష్టానికి తగ్గ భారీ ప్రతిఫలం ముట్ట చెబ్తాను. కంగారు లేదు, ఆలోచించుకొని రేపు చెప్పు"

❖ ❖ ❖

మరుచటి రోజు రాత్రిపదింతర్వాత ఎనిమిది గంటల ప్రాంతంలో –

బార్‌కి చివరగా కూర్చున్న రాజారావు తగ్గుస్వరంతో రవిని అడిగాడు.

" నేను నిన్న చెప్పిన సంగతి గురించి ఆలోచించావా?"

"దేన్ని గురించి సార్?" – రవి బీరు నింపిన గ్లాసుని రాజారావు ముందుంచుతూ అన్నాడు.

"అదే, నిన్న నీకు చూపించిన నందన్ మిశ్రాని లేవదీసెయ్య డం గురించి!"

"సార్, మీరు నిజంగానే అంటున్నారా? లేక నాతో పరిహాస మాడుతున్నారా?" – రవి విభ్రమంగా అడిగాడు.

"సీరియస్‌గానే అంటున్నాను. ఈ హొటల్‌కి అధోజగతి వాళ్ళెందరో వస్తారు. తెలివిగా బయటపడకుండా వాకబు

(మిగతా భాగం పత్రికలో చదవండి)

## ఎలక్ట్రాన్



# అమెరి'కాకమ్మ' కథలు

## వంగూరి చిట్టెన్ రాజు

అప్పుడేమో ఆయనకి 14 ఏళ్ళ వయసు. ఆయనేమో 'అమ్మ మాట వినకపోతే' అని ఒక చిన్న కథ వ్రాశారు. అప్పుడు నా వయసు మూణ్ణెల్లు. ఆ తరవాత మరో ఏడాదికి దూర్వాసుల విశ్వేశ్వరరావు (విశాఖపట్నం) రాసిన 'కవ్వపు పాట'కి బాపుగారు మొదటిసారి బొమ్మ వేశారు. అప్పటినుంచీ వాళ్ళిద్దరూ నాకు బాగా తెలుసు.

ఈ విషయాలు అందరికీ తెలినవే. కానీ ఎవరికీ తెలియనిది అప్పుడు నా వయసు మూణ్ణెల్లో, వృది నెల్లో. అది నాకూ గ్నాపకం లేదు. అదిగో ఆ వయసప్పటి నుంచీ ఆయనా, బాపుగారూ నాకు బాగా తెలుసు. ఎందుకంటే, తెలుగు చదవడం కాస్తో కూస్తో వచ్చిన కోటానుకోట్ల తెలుగు వారు హాయిగా నవ్వుకోడానికీ, శ్రుతి మించని వ్యంగానికీ, ఎంతో ఆహ్లాదకరమైన సాహిత్య వాతావరణాన్ని తెలుగునాట సృష్టించడానికీ రమణ రాత-బాపు గీత మారు పేరుగా మారిపోయింది. వారిద్దరూ సృష్టించిన ఆ అద్భుతమైన వాతావరణంలో పెరిగిన కోటానుకోట్ల మందిలో నేనూ ఒకణ్ణి. అఫ్‌కోర్స్, నాకు వారు చిన్నప్పటి నుంచి తెలుసు కానీ, వారిద్దరికీ నేను చాలా ఏళ్ళు అస్సలు తెలీదు. కేవలం సుమారు పాతికేళ్లగా నేను బాగానే తెలుసును.

1987లో నా పూర్వజన్మ సుకృతం వలన ఒకరోజు బాపుగారిని భయం, భయంగానే పిలిచాను. ఎందుకంటే, మా హ్యూస్టన్‌లో తలపెట్టిన సప్తమ తానా మహాసభల సావనీర్ 'మధురవాణి'కి నన్ను సంపాదకుడిగా పెద్దలు నియమించారు. అది తెలియగానే నా బుర్రలో వెలిగిన మొట్టమొదటి పేరు బాపు-రమణ. అవి రెండు పేర్లు అని ప్రపంచంలో ఆ రోజుల్లోనే ఎవరికీ తెలియదు. ఆ ఫోన్ ఎత్తి, హలో అన్నది సాక్షాత్తూ బాపూగారే అని తెలియగానే నాకు ముచ్చెమట్లు పట్టేసి, అనుకోకుండానే కుర్చీలోంచి లేచి నుల్చుని మాట్లాడడం మొదలు పెట్టి అయ్యా, మాది అమెరికాలో టెక్సస్. ఊరి పేరు హ్యూస్టన్. ఇక్కడ భారీ ఎత్తున మేము తెలుగు సభల జరుపుకుంటున్నాం అని గబ గబాగా వాగేయగా ఆయన, "సభలా? అందులోనూ అమెరికాలోనా? నేను రాను" అని ఫోన్ పెట్టెయ్యబోతుంటే, నేను బుదుగు కంటే ఘోరిగా, "మాకు అట్ట మీద అద్భుతమైన బొమ్మ కావాలి" అని అరిచాను. ఆ అరుపేదో ముందే అరవచ్చుగా అనకుండా, ఆ ఏడుపేదో ముందే ఏడవచ్చుగా అనే ధోరణిలో మాట్లాడకుండా బాపుగారు చల్లబడ్డారు. బాపుగారు భగ్గుమనడం, అర క్షణంలో చల్లారిపోవడం ఆ తరువాత నేను ప్రత్యక్షంగానే చూశాను.

"సరే, బొమ్మ వేస్తాను, ఎలాంటి బొమ్మ కావాలీ?" అని అడిగారు బాపుగారు. అంటే, మీకు పండగలూ, గుళ్ళూ గోపురాలూ, దెయ్యాలూ, భూతాలూ కావాలా? చీర కట్టుకున్న లిబర్టీ అమ్మాయి కవరు మీద ఉండాలా? మొదలైన ప్రశ్నలు అడిగి నా అభిప్రాయాలు తెలుసుకుని, ఎప్పటికి కావాలో కనుక్కున్నారు. అదే అవకాశం కదా అని, "సార్, మా మధురవాణికి రమణగారి చేత ఏమైనా మంచి ఆర్టికిల్ రాయించి పెట్టగలరా?" అని అడిగాను.

"ఇదిగో, ఆయన్నే అడగండి. మధ్యలో నా రికమండేషన్ ఎందుకూ?" అని బాపుగారు ఫోన్ రమణగారికిచ్చారు. నా జన్మలో మొట్టమొదటిసారిగా బాపుగారి గొంతుక విన్న పది నిముషాలలో, "హలో, ఎలా ఉన్నారు?" అని రమణగారి గొంతుక కూడా వినడం కూడా నా జన్మలో మొట్టమొదటిసారి. వెనువెంటనే ఇంకా భయం, భయంగా, నెర్వస్‌గా నేను కుర్చీ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**నేనూ - ముళ్ళపూడిగారూ... అనగా నక్కా - నాకలోకమూ**